

'కార్మికుల రక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలి'

పార్వతీపురం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎండల తీవ్రత దృష్ట్యా వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల రక్షణకు సంబంధిత యజమానులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఉప కార్మిక కమిషనర్ డీవీ ప్రసాదరావు సోమవారం ఒక ప్రకటనలో ఆదేశించారు. వడగాడ్పుల నేపథ్యంలో వివిధ సంస్థలు, దుకాణాలు, పరిశ్రమలు, భవన నిర్మాణ రంగాల కార్మికుల పని గంటల్లో మార్పులు చేయాలన్నారు. నీడపట్టున నిర్మాణ రంగ పనులు చేసుకునే అవకాశం కల్పించాలని సూచించారు. పని ప్రదేశాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు.



నేడు ఆంధ్రజ్యోతి..
'కార్ అండ్ బైక్ రేస్ లక్కీడ్రా'

స్థలం: ఎచ్చెర్ల ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో..
సమయం: ఉదయం 11.30 గంటలకు..
హాజరుకానున్న ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి



శ్రీకాకుళం, మార్చి 24(ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతి యాజమాన్యం పాఠకుల కోసం 'కార్ అండ్ బైక్ రేస్'ను ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. ఆంధ్రజ్యోతి 22వ వార్షికోత్సవ పురస్కారం నేపథ్యంలో శ్రీకాకుళం యూనిట్(శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం)స్థాయిలో విజేతల ఎంపిక కోసం మంగళవారం లక్కీ డ్రా తీయనుంది. ఎచ్చెర్లలోని యూనిట్ కార్యాలయంలో ఉదయం 11.30 గంటలకు నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి శ్రీకాకుళం ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. లక్కీ డ్రా ద్వారా ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలతోపాటు వందమంది ప్రోత్సాహక బహుమతుల కోసం విజేతలను ఎంపిక చేస్తారు. గతేడాది నవంబరు నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి వరకు ప్రతి నెలా మూడు చొప్పున నాలుగు నెలలకు 12 కూపన్లు 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో ప్రచురించారు. ఒక్కో నెల కూపన్లు ఒక సెట్టుగా.. నాలుగు నెలలకు నాలుగు సెట్ల కూపన్లను 'ఆంధ్రజ్యోతి' యూనిట్ కార్యాలయానికి మూడు జిల్లాల నుంచి వేలాది మంది పాఠకులు కూపన్లు పంపించారు. లక్కీ డ్రా ద్వారా ఉమ్మడి జిల్లాలో మొదటి బహుమతి బైక్, ద్వితీయ బహుమతి రిఫ్రిజరేటర్, తృతీయ బహుమతి కలర్ టీవీ, వంద మందికి కన్సొలేషన్ బహుమతులు ఇస్తారు. అలాగే త్వరలో నిర్వహించే రాష్ట్రస్థాయి లక్కీడ్రాలో బంపర్ బహుమతిగా కారు గెలుచుకునే అవకాశం ఉంది.



అవిశ్వాసానికి రంగం సిద్ధం

- పార్వతీపురం పురపాలక సంఘంలో వేడెక్కిన రాజకీయాలు
- జాయింట్ కలెక్టర్, కమిషనర్‌కు నోటీసు ఇచ్చిన ఎమ్మెల్యే, టీడీపీ కౌన్సిలర్లు



జేసీకి అవిశ్వాస తీర్మానం నోటీసు ఇస్తున్న ఎమ్మెల్యే, టీడీపీ కౌన్సిలర్లు

పార్వతీపురం, మార్చి24(ఆంధ్రజ్యోతి): పార్వతీపురం పట్టణంలో సోమవారం ఒక్కసారిగా రాజకీయాలు వేడెక్కాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ బి.గౌరీశ్వరి, వైస్ చైర్మన్లు కొండపల్లి రుక్మిణి, ఇండుపూరు గుణేష్‌లపై అవిశ్వాసం తీర్మానం ప్రకటించారు. ఈ మేరకు ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఆధ్వర్యంలో టీడీపీ కౌన్సిలర్లు జాయింట్ కలెక్టర్ శోభిక, కమిషనర్ సీహెచ్.వెంకటేశ్వర్లుకు నోటీసులు అందించారు. అంతక ముందు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో టీడీపీ, ఇండిపెండెంట్ కౌన్సిలర్లు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీకి చెందిన కౌన్సిలర్లు రణభేరి బంగారు నాయుడు, చిన్నమనాయుడు తదితరులు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. అనంతరం ప్రస్తుత పాలకవర్గం, చైర్‌పర్సన్ , వైస్ చైర్మన్లపై అవిశ్వాసం నోటీసు అందించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. దీనికి సంబంధించి కౌన్సిలర్ల సంతకాలు సేకరించిన తర్వాత వారంతా మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. తొలుత కమిషనర్, ఆ తర్వాత జేసీకి నోటీసులు, సంతకాల పత్రాలు ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బెలగాం జయ ప్రకాష్ నారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి.శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు కె.మధుసూదనరావు, కె.నారాయణరావు, జి.రవికుమార్, సునీల్, ఎం.వెంకటేష్, రాజశేఖర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పురపాలక సంఘంపై టీడీపీ జెండా!

పార్వతీపురంలో 30 వార్డులు ఉండగా.. గతంలో వైసీపీ కౌన్సిలర్లు 22 మంది, ఐదుగురు టీడీపీ , ముగ్గురు ఇండిపెండెంట్ కౌన్సిలర్లు ఉండేవారు. ఎన్నికల తర్వాత సీన్ మారింది. ఇప్పటి వరకు టీడీపీలోకి సుమారు 13 మంది వైసీపీ కౌన్సిలర్లు చేరారు. దీంతో టీడీపీ కౌన్సిలర్ల సంఖ్య 18కి చేరింది.

ఇండిపెండెంట్ కౌన్సిలర్లతో పాటు ఎక్స్ అఫిషియో సభ్యుడు ఎమ్మెల్యేతో కలిపి టీడీపీ సభ్యుల సంఖ్య 22కు చేరింది. ఈ నేపథ్యంలో పార్వతీపురం పురపాలక సంఘంపై టీడీపీ జెండా ఎగిరే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. మున్సిపల్ చైర్‌పర్సన్‌తో పాటు వైస్ చైర్మన్ల పదవులను దక్కించుకునే చాన్స్ ఉంది. మెజార్టీ వైసీపీ కౌన్సిలర్లలో ఒక్కొక్కరూ టీడీపీలో చేరడంతో అవిశ్వాసంలో తెలుగుదేశం పార్టీకి విజయం పక్కా అనే వ్యాఖ్యలు సర్వత్రా వినిపిస్తున్నాయి.



మున్సిపల్ కమిషనర్‌కు నోటీసు అందిస్తూ..



టీడీపీలో చేరిన వైసీపీ కౌన్సిలర్లకు పార్టీ కండువా వేస్తున్న ఎమ్మెల్యే విజయచంద్ర

విజయం సాధిస్తాం...

గత నాలుగేళ్లుగా పార్వతీపురం పురపాలక సంఘం కనీస అభివృద్ధికి నోచుకోలేదు. పట్టణ పురోగతికి మేము ప్రయత్నిస్తున్నప్పటికీ వైసీపీ నాయకుల వైఖరి మారడం లేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుత పాలకవర్గంపై 20మంది కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టాలని నిర్ణయించారు.' అని ఎమ్మెల్యే విజయచంద్ర తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయం వద్ద ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ... 'ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనకు మద్దతనిస్తూ పార్వతీపురం పురపాలక సంఘంలో వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరడం ఎంతో ఆనందంగా ఉంది. వారందరి మద్దతుతో పార్వతీపురాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ పురపాలక సంఘంగా అభివృద్ధి చేస్తాం. ఇప్పటికే అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చాం. తప్పకుండా విజయం సాధిస్తాం.' అని చెప్పారు.

అకాల కష్టం

6లో

- జిల్లాలో భారీ వర్షం
- ఈదురుగాలుల బీభత్సం
- నీట మునిగిన పంటలు
- మొక్కజొన్నకు ఎక్కువ నష్టం

పార్లమెంట్‌లో అరకు కాఫీ

- స్టాల్స్ ప్రారంభించిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు

పార్వతీపురం, మార్చి24(ఆంధ్రజ్యోతి): పార్లమెంట్‌లోని ఉభయ సభల్లో సోమవారం అరకు కాఫీ స్టాల్స్ ఏర్పాటు చేశారు. వాటిని కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, పీయూష్ గోయల్, జువల్ ఓరాం, కిరణ్ రిజిజుతో పాటు రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా స్టాల్స్‌లో అరకు కాఫీతో పాటు వివిధ అటవీ ఉత్పత్తులను ప్రదర్శించారు. అనంతరం మంత్రి సంధ్యారాణి ఢిల్లీ నుంచి ఫోన్ ద్వారా మాట్లాడుతూ.. అరకు కాఫీకి ఈ స్థాయిలో గుర్తింపు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పార్లమెంట్‌లో స్టాల్స్ ఏర్పాటుకు కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు గిరిజన సంక్షేమశాఖ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయంలో ఎంపీల సహకారం కూడా మరువలేనిదన్నారు.



అరకు కాఫీ స్టాల్స్ ప్రారంభోత్సవంలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు

పౌరుల సేవలో పురమిత్ర

- మున్సిపాలిటీల్లో ఇంటి నుంచే ఫిర్యాదుకు అవకాశం
- త్వరలో అందుబాటులోకి యాప్

6లో

సాలూరు పండుగ ఏర్పాట్లపై ఏఎస్పీ ఆరా

- సిరిమాను తయారీ, అంజలి రథం పనుల పరిశీలన

మూడు గంటలు.. హైడ్రామా!

- ఆహ్వానం లేకపోయినా మండల పరిషత్ సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ
- కూటమి ఎంపీటీసీలు, అధికారుల అభ్యంతరం
- నిబంధనలకు విరుద్ధమని వెల్లడి
- లిఖితపూర్వకంగా తెలపడంతో వెనుదిరిగిన వైనం



ఎంపీడీవోతో వాగ్వాదం చేస్తున్న ఎమ్మెల్సీ

పాలకొండ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): పాలకొండ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం హైడ్రామా నెలకొంది. సర్వసభ్య సమావేశానికి ఆహ్వానం లేకపోయినప్పటికీ ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ వైసీపీ ఎంపీటీసీలతో హాజరయ్యారు. దీనిపై కూటమి ఎంపీటీసీలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఎంపీడీవో వి.రంగారావు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకురాగా.. తనకు లిఖిత పూర్వకంగా ఇస్తే సమావేశం నుంచి వెనుదిరుగుతానని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 44 ప్రకారం.. నియోజకవర్గంలోని ఎమ్మెల్యేకు ఎటువంటి హక్కులు ఉంటాయో, తనకూ కూడా అవే వర్తిస్తాయని చెప్పారు. ' అయితే పాలకొండ మండలంలో ఎమ్మెల్సీకి ఓటు హక్కు లేదు. వీరఘట్టం మండలంలో ఉన్నందున అక్కడ సమావేశంలో మాత్రమే హాజరవ్వొచ్చు. పంచాయతీ రాజ్ చట్ట ప్రకారం.. ఎమ్మెల్సీ పాలకొండ సర్వసభ్య సమావేశానికి హాజరవ్వడం నిబంధనలకు విరుద్ధం.' అని ఎంపీడీవో, కూటమి ఎంపీటీసీ సభ్యులు వెల్లడించారు. ఏదేమైనా తనకు లిఖితపూర్వకంగా ఇవ్వాలని ఎమ్మెల్సీ పట్టుపట్టారు. ఉద యం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సమావేశానికి హాజరైన అధికారులు, ఎంపీటీసీలు నిరీక్షించారు. ఆ తర్వాత ఎంపీడీవో లిఖితపూర్వకంగా ఎమ్మెల్సీకు సమాధానం ఇచ్చారు. మరోవైపు సీఐ చంద్రమౌళి, ఎస్ఐలు ప్రయోగమూర్తి, కళాధర్ అక్కడకు చేరుకుని సమావేశ మందిరం నుంచి వెళ్లాలని ఎమ్మెల్సీకి సూచించారు. లేకుంటే లాఅండ్ ఆర్డర్ సమస్య తలెత్తే అవకాశం ఉందని వివరించారు. ఈక్రమంలో వైసీపీ, కూటమి ఎంపీటీసీల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాలను సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. మధ్యాహ్నం రెండు గంటల తర్వాత వైసీపీ ఎంపీటీసీలతో కలిసి వెనుదిరిగారు. అనంతరం ఎంపీపీ బి.భాను ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ మండల సమావేశం నిర్వహించారు.

సమయాన్ని వృథా చేశారు..

పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన లేకుండా ఎమ్మెల్సీ విక్రాంత్ పాలకొండ మండల పరిషత్ సమావేశానికి హాజరై ప్రజల సమస్యలపై చర్చించాల్సిన సమయాన్ని వృథా చేశారని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ తెలిపారు. సమావేశానికి హాజరయ్యే అర్హత, ఆహ్వానం లేనప్పటికీ ఎమ్మెల్సీ వచ్చి రసాభాస చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ తీరు అభ్యంతరకరమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన క్షణం నుంచే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుందని, వాటిని చూసి తట్టుకోలేక ఎమ్మెల్సీ విక్రాంత్, మాజీ ఎమ్మెల్యే కళావతి రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు.

క్షయ నిర్మూలనే లక్ష్యం

- ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో అశుతోష్ శ్రీవాత్సవ

పార్వతీపురం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): క్షయవ్యాధి నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలని.. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పార్వతీపురం ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో ప్రాజెక్టు అశుతోష్ శ్రీవాత్సవ పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయ నివారణా దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్‌జీవో హోమ్‌లో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో టీబీ పరీక్షలు జరుపుతున్నట్లు తెపాఆరు. ఎక్స్‌రే యంత్రాలు, ఆధునికమైన సిబినాట్, 19 ఆర్‌టీపీసీఆర్ టీబీ నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉన్నాయన్నారు. వ్యాధిగ్రస్థులకు ఆరు నెలలకు సరిపడా మందులు ఉచితంగా ఇవ్వడమే కాకుండా ప్రతి నెలా రూ.వెయ్యి వారి ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిపారు. డీఎంహెచ్‌వో ఎస్.భాస్కరరావు మాట్లాడుతూ.. రోగులు క్రమం తప్పకుండా మందులు తప్పకుండా వేసుకునేలా సిబ్బంది పర్యవేక్షించాలన్నారు. అనంతరం ఉత్తమ సేవలందించిన వైద్యులు, వైద్య సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నియంత్రణ అధికారి ఎం.వినోద్‌కుమార్, ఆర్‌బీఎస్‌కే సమన్వయ అధికారి పి.ఎల్.రఘుకుమార్, ఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు కిషోర్ తదితరులున్నారు.



డీఎంహెచ్‌వోను సత్కరిస్తున్న ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో తదితరులు

ఒడిశా కంచె పరిశీలన

- ఆర్వోఎఫ్ఆర్ పరిధిలో లేదని ఏపీ అధికారుల నిర్ధారణ

సాలూరు రూరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): కొఠియా గ్రూప్ ఎగువశెంబిలో కత్తులకొండ వద్ద ఒడిశా నిర్మించిన కంచెను సోమవారం ఏపీ అధికారులు పరిశీలించారు. ఆర్వోఎఫ్ఆర్ భూములను ఆక్రమించి ఒడిశావాసులు మైనింగ్ కోసం కంచె వేసినట్టు ఎగువశెంబి వాసులు ఇటీవల సాలూరు తహసీల్దార్ ఎన్వీ రమణకు ఫిర్యాదు చేసిన విషయం విదితమే. ఆయన ఆదేశాల మేరకు ఒడిశా కంచె వేసిన ప్రాంతాన్ని ఆర్ఐ మౌలాలీ, వీఆర్వో తిరుమల, అటవీశాఖాధికారులు గంగరాజు, శ్రీనాథ్, ట్రైనీ ఎస్ఐ రమణ, పోలీసులు సోమరాజు, ఈశ్వరరావు తది తరులు పరిశీలించారు. గ్రామస్థులతో మాట్లాడారు. ఒడిశా వేసిన కంచె స్థలం అటవీశాఖ మంజూరు చేసిన ఆర్వోఎఫ్ఆర్ స్థలం ఒకటి కాదని నిర్ధారించారు. ఆర్వోఎఫ్ఆర్ భూమి అక్కడకు కొద్ది దూరంలో ఉందని రైతులకు వివరించారు. కాగా ఒడిశావాసులు ఆకస్మికంగా కంచె పనులు చేయడంపై ఎగువశెంబి గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామసభ పెట్టి తమకు ఈ విషయం చెప్పి ఉంటే బాగుండేదన్నారు.



ఒడిశా వేసిన కంచెను పరిశీలిస్తున్న ఏపీ అధికారుల బృందం

బెట్టింగ్‌లతో జీవితాలు
నాశనం చేసుకోవద్దు: ఎస్పీ

బెలగాం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : ఆన్‌లైన్ బెట్టింగ్‌లతో యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్పీ ఎస్వీ మాధవరెడ్డి సూచించారు. సోమవారం విలేఖర్లతో మాట్లాడుతూ.. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లపై యువత బెట్టింగ్‌లకు పాల్పడుతూ.. ఆర్థికంగా నష్టపోయి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, వాటి జోలికి వెళ్లరాదని తెలిపారు. గతంలో బెట్టింగ్‌లకు పాల్పడిన వారిపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడినా, ఇతరులను ప్రోత్సహించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్రికెట్ మ్యాచ్‌లను వినోదం కోసం చూడాలే తప్పా విషాదం కోసం కాదన్నారు.



ఎస్పీ మాధవరెడ్డి

గవరమ్మపేటలో గజరాజులు

జియ్యమ్మవలస, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): కొద్దిరోజులుగా గరుగుబిల్లి మండలంలో సంచరించిన ఏనుగులు సోమవారం మధ్యాహ్నం జియ్యమ్మవలస మండలంలో ప్రత్యక్షమయ్యాయి. చింతలబెలగాం - ఎరుకలపేట గ్రామాల మధ్య సంచరించిన గజరాజులు కాసేపు తోటపల్లి - గుణుపూర్ ప్రధాన రహదారిపై హల్‌చల్ చేశాయి. దీంతో వాహన చోదకులు కొంత ఆందోళనకు గురయ్యారు. కొద్ది సేపటి తరువాత అవి పొలాల్లోకి వెళ్లి అరటి పంటను నాశనం చేశాయి. ప్రస్తుతం గవరమ్మపేట గ్రామ సమీపంలోకి అవి చేరడంతో ఆ ప్రాంతవాసులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. ఏనుగులను ఇక్కడి నుంచి తరలించి తమకు, పంటలకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా చూడాలని కోరుతున్నారు. మరోవైపు కురుపాం ఫారెస్ట్ రేంజర్ గంగరాజు పర్యవేక్షణలో ట్రాకర్స్ ఏనుగుల సంచారాన్ని పరిశీలిస్తునానరు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు.



చెరువు కాదండోయ్..

పార్వతీపురం టౌన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి):ఈ ఫొటో చూసి చెరువు అనుకుంటే పొరబడినట్టే. ఇది ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానం. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత కురిసిన భారీ వర్షానికి ఇలా మారింది. వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో క్రీడా మైదానంలో ఇలా నిలిచిపోయింది. దీంతో ఆ ప్రాంతం చెరువును తలపించగా.. ఉదయం వేళ వాకర్స్ ఇబ్బంది పడ్డారు. ఈ విషయంపై మున్సిపల్ ప్రజారోగ్యశాఖ ఇన్‌స్పెక్టర్ పకీరురాజును వివరణ కోరగా వెంటనే వర్షపు నీటిని మళ్లించేందుకు చర్యలు చేపడతామన్నారు.



● మన్యం జిల్లాలో భారీ వర్షం ● నీట మునిగిన పంటలు ● మొక్కజొన్నకు ఎక్కువ నష్టం

అకాల కష్టం

జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత కురిసిన వర్షంతో రైతన్నలు తీవ్రంగా నష్టపోయారు. పంటలు దెబ్బతినడంతో ఆర్థిక ఇబ్బందులు తప్పవని వాపోతున్నారు. ముఖ్యంగా మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయినట్టు చెబుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.


చెరువును తలపిస్తున్న పొలం

నువ్వుపంటకు పరిహారం ఇవ్వాలి

పాలకొండ, మార్చి 24(ఆంధ్రజ్యోతి): నష్టపోయిన నువ్వు పంటకు ప్రభుత్వం పరిహారం అందించాలని ఏపీ రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు చందక కేశవరావు, జిల్లా కోశాధికారి బొత్స గౌరునాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సోమవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి నువ్వు పంట మునిగిపోయిందన్నారు. పొలాల్లో నీరు చేరడంతో ఎందుకూ పనికిరాకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో కురిసిన వర్షాలకు నష్టపోయిన పంటలను నమోదు చేయాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారని గుర్తు చేశారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు.

ఈదురుగాలుల బీభత్సం

● నేలకొరిగిన జీడిమామిడి, అరటి
● వర్షం నీటిలో నువ్వుపంట


ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న వర్షపునీరు

పాలకొండ, మార్చి 24(ఆంధ్రజ్యోతి): డివిజన్ కేంద్రమైన పాలకొండతో పాటు వీరఘట్టం, సీతంపేట మండలాల్లో ఆదివారం అర్ధరాత్రి ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. ఈదురుగాలులతో పాటు భారీ వర్షం కురవడంతో వాణిజ్య పంటలైన జీడిమామిడి, అరటి, మొక్కజొన్న తదితర పంటలపై తీవ్ర ప్రభావం చూపించింది. ఇప్పుడిప్పుడే మామిడి పిందెలు వస్తున్న తరుణంలో ఈదురుగాలుల ప్రభావంతో పంట నేలరాడంతో రైతులు దిగులు పడుతున్నారు. జీడిమామిడి పంట కూడా నేలమట్టం కావడంతో రైతాంగం ఆందోళన చెందుతున్నారు. వీరఘట్టం, పాలకొండ మండలాల్లోని మొక్కజొన్న, కాయగూరల పంటలు కూడా నేలకొరిగాయి. ఇటీవల వేసవి దాహార్తిని తీర్చేందుకు తోటపల్లి ప్రాజెక్టు అధికారులు ఎడమ, కుడి ప్రధాన కాలువల ద్వారా నీరు విడుదల చేశారు. దీనితో రైతాంగం నీటిని వినియోగించుకొని రబీ కింద నువ్వు పంట వేశారు. ఇప్పుడిప్పుడే కొన్ని గ్రామాల్లో మొలకెత్తుతున్న తరుణంలో అకాల వర్షం కురవడంతో మొలకెత్తిన మొక్కలు కుళ్లిపోయే ప్రమాదం ఉందని రైతులు పేర్కొం టున్నారు. వర్షపు నీరు పంట పొలా ల్లో నిల్వ ఉండడంతో నువ్వుపై తీవ్ర ప్రభావం చూపుతుందని రైతులు పేర్కొంటున్నారు. ఆది వారం రాత్రి కురిసిన భారీ వర్షం అధిక శాతం రైతాంగానికి కష్టాలు తెచ్చిపె ట్టింది. మరోవైపు ఈ వర్షం వే సవి దుక్కులకు మేలు చేస్తుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. డివిజన్ కేంద్రమైన పాలకొండలో ఈదురుగాలుల బీభత్సానికి ఫ్లెక్సీలు, రేకులషెడ్లు ఎగిరిపోయాయి. రాత్రి ఒంటి గంట నుంచి ఉదయం 9 వరకు పట్టణంలోని వివిధ ప్రాంతా ల్లో విద్యుత్ వైర్లు సరిచేసే పనుల్లో సిబ్బంది నిమగ్నమయ్యారు. పట్టణంలోని విద్యుత్ సరఫరాను పునరుద రించారు. స్థానిక మార్కెట్ యార్డులో విద్యుత్ స్తంభం విరిగిపోవడంతో యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించారు. పాలకొండ పట్టణంలోని మురుగుకాలువల్లో పూడికలు తీయకపోవడంతో వర్షపు నీరు ప్రధాన రహదారిపై ప్రవహించింది. దీనితో వాహన చోదకులు, పాదచారులు ఇబ్బందులకు గురయ్యారు.


నీట మునిగిన మినపపంట



నేలకొరిగిన మొక్కజొన్న

సీతానగరం, మార్చి 24(ఆంధ్రజ్యోతి): మండలంలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో కురిసిన అకాల వర్షానికి వివిధ ప్రాంతల్లో మొక్కజొన్న పంట నేలమట్టమైంది. లక్ష్మీపురం గ్రామానికి చెందిన పువ్వుల లక్ష్మికి చెందిన జొన్న చేలు నేలకొరిగాయి. దీంతో ఏం చేయాలో తెలియడం లేదని బాధిత మహిళా రైతు ఆవేదన వ్యక్తం చేస్తోంది.



వర్షంతో భయం

భామిని, మార్చి 24(ఆంధ్రజ్యోతి): మెరుపులు.. ఉరుములు.. భారీ శబ్దాలతో ఆదివారం అర్ధరాత్రి కురిసిన వర్షంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఈ వర్షం మొక్కజొన్న, వరి, నువ్వు, జీడిమామిడి పంటలకు అనుకూలంగా ఉంటుందని, టమాటా పంటకు కొంత నష్టం వాటిల్లుతుందని రైతులు పేర్కొంటున్నారు. మెట్టు దక్కులకు అనుకూలంగా ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు.



రైతులకు నష్టం

వీరఘట్టం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): వీరఘట్టంలో ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత కురిసిన భారీ వర్షానికి పంట పొలాలు నీట మునిగాయి. పొలాల్లో బస్తాల్లో ఉంచిన మొక్కజొన్న పిక్కలు తడిసి ముద్దయ్యాయి. కొన్ని చోట్ల మొక్కజొన్న పంట నేలకు ఒరిగింది. తడిసిన మొక్కజొన్న పిక్కలను రైతులు ఎండలో ఆరవేయడానికి అవస్థలు పడ్డారు.

తడిసిపోయిన మొక్కజొన్న పిక్కలను ఆరవేస్తున్న రైతులు


తడిసిన మొక్కజొన్నను ఎత్తుతున్న రైతులు

భారీ వర్షం

బలిజిపేట, మార్చి 24(ఆంధ్రజ్యోతి): బలిజిపేట మండలంలో సోమవారం వేకువజామున కురిసిన అకాల వర్షానికి రైతన్నలకు అపార నష్టం సంభవించింది. పొలాల్లో నిల్వ చేసిన మొక్కజొన్న పంట, ధాన్యం నీట మునిగాయి. రావివలసలో సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలోని మొక్కజొన్న పంట యంత్రాలతో విత్తనాలు వేరుచేసి ఆదివారం నిల్వ చేశారు. ఇవి నీట తడిసిపోయాయి. సుమారు 30 ఎకరాల్లో ధాన్యం కూడా వర్షానికి ముద్దయిందని బాధిత రైతులు తెలిపారు. తడిసిన మొక్కజొన్న, ధాన్యం నాణ్యత తగ్గిపోతుందని, ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా పంటను కొనుగోలు చేయాలని బాధిత రైతులు అధికారులను కోరుతున్నారు. వందలాది ఎకరాల్లో నువ్వు పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. పెదపెంకి, తుమరాడ, అరసాడ, పదమాయవలస, నారాయణపురం, పలగర, బలిజిపేట తదితర గ్రామాల్లో వర్షం కారణంగా నష్టం వాటిల్లినట్టు రైతులు తెలిపారు. మండలంలో ఆదివారం రాత్రి 34.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని తహసీల్దార్ రత్నకుమారి తెలిపారు.



రాజాం మున్సిపల్ కార్యాలయం

పౌరుల సేవలో పురమిత్ర

● మున్సిపాలిటీలలో ఇంటి నుంచే ఫిర్యాదుకు అవకాశం
● త్వరలో అందుబాటులోకి యాప్ ● చిత్రం తీసి ఫిర్యాదు చెయ్యొచ్చు

రాజాం రూరల్, మార్చి 24(ఆంధ్రజ్యోతి): నగర పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో నివశిస్తున్న పౌరులకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. ఇప్పటికే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అనేక పౌరసేవలు అందుబాటులోకి తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం పురమిత్ర యాప్‌కు రూపకల్పన చేసింది. ఒకటి, రెండు వారాల్లో ఈ యాప్ పుర పౌరులకు అందుబాటులోకి రానుంది. ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) సహకారంతో రూపొందించిన ఈ యాప్ ద్వారా దశల వారీగా సుమారు 150 సేవలు అందుబాటులోకి రానున్నాయి.

జిల్లాలో ఇలా...

● కార్పొరేషన్ 1. విజయనగరం. 50 డివిజన్లు, సుమారు 3 లక్షల జనాభా.
● మున్సిపాలిటీలు: 2. రాజాం (24 వార్డులు, సుమారు 60 వేల జనాభా), బొబ్బిలి (31 వార్డులు, సుమారు 70 వేల జనాభా)
● నగర పంచాయతీ: 1. నెల్లిమర్ల (20 వార్డులు, సుమారు 20 వేల జనాభా)

నేరుగా ఇవ్వక్కరలేదు..

ఈ యాప్ అందుబాటులోకి వస్తే దరఖాస్తులు ఇచ్చేందుకు మున్సిపల్ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. క్యూలైన్లలో వేచి ఉండాల్సిన పనిలేదు. ఇంట్లోనే కూచుని అన్నీ చేసుకోవచ్చును. ప్రస్తుతం ప్రతి సోమవారం పురపాలక కార్యాలయాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అక్కడికెళ్లి అధికారులకు వినతిపత్రాలు అందజేస్తున్నారు. త్వరలో పురమిత్ర యాప్‌లోనే ఫిర్యాదు చేసే అవకాశం రానుంది. పన్ను చెల్లింపులు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, వివాహ ధ్రు వీకరణ పత్రాలు పొందడంతో పాటు అన్నిరకాల బిల్లులు ఈ యాప్ ద్వారా చెల్లించే వెసులుబాటు కల్పించారు.

పరిష్కరించకపోతే.

పురమిత్ర యాప్‌లో పొందుపరిచిన సమస్యను సంబంధిత అధికారి గడువులోగా పరిష్కరించాలి. ఆ చిత్రాన్ని యాప్‌లో అధికారి అప్‌లోడ్ చేయాలి. ఈ విధానం వల్ల ఫిర్యాదుదారు పురోగతి తెలుసుకునేందుకు వీలవుతుంది. ఒక వేళ అధికారి స్పందించి సమస్య పరిష్కరించకపోతే.. సమస్య పైస్థాయి అధికారి పరిగణనలోకి వెళ్తుంది. ఆపై సంబంధిత అధికారి బాధ్యుడయ్యేలా యాప్‌ను రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసింది.

త్వరలో అందుబాటులోకి..

పురమిత్ర యాప్‌ను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించింది. ఒకటి, రెండు వారాల్లో ఈ యాప్ పౌరులకు అందుబాటులోకి రానుంది. ఈ యాప్ ద్వారా ప్రజలు నేరుగా ఫిర్యాదు చేసుకోవచ్చును.

- రామ అప్పలనాయుడు, కమిషనర్, రాజాం మున్సిపాలిటీ

150 రకాల సేవలు

ప్లేస్టోర్‌లోకి వెళ్లి పురమిత్ర యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. రెవెన్యూ, ప్రజారోగ్యం, తాగునీరు, పట్టణ ప్రణాళికా విభాగం, ప్రజారోగ్యం, ఇంజినీరింగ్, అకౌంట్స్, పరిపాలనా విభాగం ఇలా.. అన్ని విభాగాల సేవలను ఇందులో పొందుపరిచారు. దశల వారీగా 150 రకాల సేవలను పురమిత్ర యాప్ ద్వారా వినియోగించుకునే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పురాల ప్రజలకు కల్పించనుంది.

చిత్రం తీసి.. వాయిస్ రికార్డింగ్

సమస్యకు సంబంధించిన చిత్రాన్ని తీసి... వాయిస్ రికార్డ్ చేస్తే అక్షరాలు టైప్ అయ్యేలా యాప్‌లో పొందుపరిచారు. పంపిన సమస్యకు సంబంధించిన సమాచారం నేరుగా సంబంధిత విభాగాధికారికి చేరుతుంది. ఆ సమస్య తీవ్రతను బట్టి పరిష్కరించేందుకు మూడు నుంచి 15 రోజులు, గరిష్ఠంగా 30 రోజుల వ్యవధిని నిర్ణయించారు.

మురిపించిన మేఘాలు

సాలూరు రూరల్, మార్చి 24(ఆంధ్రజ్యోతి): కొద్దిరోజులుగా ఎండలు మండుతున్న తరుణంలో సాలూరు ఏజెన్సీలో కురిసిన వర్షం సేదదీర్చింది. వేకువజామున నాలుగ నుంచి ఉదయం ఆరు గంటల వరకు ఏకధాటిగా వర్షం కురిసింది. గత రెండు రోజులుగా ఆకాశం మేఘావృతమై వాతావరణం చల్లబడింది. సోమవారం ఉదయం ఏజెన్సీలోని వివిధ ప్రాంతాల్లో మేఘాలు కిందకు దిగినట్టు కనిపించిన దృశ్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.


సాలూరు ఏజెన్సీలో సోమవారం ఉదయం మేఘాలు ఇలా..

ఇవేం రోడ్లు బాబోయ్!

● అడుగడుగునా గుంతలతో అవస్థలు


సతివాడ వద్ద రహదారిపై తేలిన రాళ్లు

భామిని, మార్చి 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ రహదారులు భయానకంగా తయారయ్యాయి. కొన్ని రోడ్ల పనులు ప్రారంభించినా... అసంపూర్తిగా ఉండిపోవడంతో ప్రజలకు కొత్త కష్టాలు మొదలయ్యాయి. అలికాం-బత్తిలి ముఖ్య రహదారి పనుల్లో అలసత్వంపై ప్రజలు పెదవి విరుస్తున్నారు. కొత్తూరు నుంచి బత్తిలికి దూరం 30 కిలోమీటర్లు. ఈ మార్గంలో కొరమ నుంచి ఘనసర, బిల్లుమడ వరకు గల 8 కిలోమీటర్ల రహదారిపై ప్రయాణమంటేనే వాహన చోదకులు హడలిపోతున్నారు. ఈ రహదారి నిర్మాణానికి గత వైసీపీ ప్రభుత్వంలో రూ.2.4 కోట్లు మంజూరయ్యాయి. ఆ నిధులతో పనులు చేపట్టారు. కానీ అవి అర్థాంతరంగా నిలిచిపోయాయి. దీంతో కష్టాలు అలాగే ఉండిపోయాయి. రహదారి అడుగడుగునా గుంతలతో భీతిగొల్పుతోంది. వర్షం పడితే నీరు నిలిచి... గుంతలు చెరువులను తలపిస్తున్నాయి. ఈ రోడ్డుపై ద్విచక్ర వాహన చోదకుల కష్టాలు వర్ణనాతీతం. దుమ్ము, ధూళి రేగడంతో అవస్థలు పడుతున్నారు. రాత్రి వేళల్లో గోతులను గుర్తించలేక ద్విచక్ర వాహన చోదకులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రహదారి మీదుగానే గుణుపూర్, రాయగడ, ఛత్తీస్‌గడ్ తదితర ప్రాంతాలకు భారీ వాహనాలు వెళుతుంటాయి. ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి గోతుల్లో నీరు నిలిచిపోవడంతో సోమవారం వాహన చోదకులు ఇక్కట్లకు గురయ్యారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవచూసి... రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.


సింగిడి సమీపంలో ఏబీ రోడ్డుపై గుంతల్లో నీరు

అందరి సహకారంతో క్షయ నివారణ

● డీఎంహెచ్ఓ డాక్టర్ జీవనరాణి

విజయనగరం రింగురోడ్డు, మార్చి 24(ఆంధ్రజ్యోతి): ప్రజలందరి సహకారంతో అవగాహనతోనే క్షయ వ్యాధిని నిర్మూలించవచ్చునని, టీబీ రహిత భారతదేశం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీఎంహెచ్ఓ డాక్టర్ ఎస్.జీవనరాణి అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఆర్ అండ్ బీ జంక్షన్ వద్ద డీఎంహెచ్ఓ జీవనరాణి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షయ వ్యాధిని అంతం చేసే దిశగా ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. బాధితులకు అన్ని ప్రభుత్వాస్పత్రుల్లో పరీక్షలు, మందులను అందజేస్తున్నామన్నారు. ప్రతినెల వారి బ్యాంకు ఖాతాలో రూ.వెయ్యి వంతున జమ చేస్తున్నట్లు చెప్పారు. బాధితులు క్రమం తప్పకుండా మందులు వాడటం వల్ల పూర్తిగా నయం చెయ్యవచ్చన్నారు.

ఏఎన్ఎంకు అవార్డు

టీబీ నిర్మూలనకు చేసిన సేవలను గుర్తించి గజపతినగరం మండలం మరుపల్లి పీహెచ్‌సీలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం టి.కృష్ణవేణికి డీఎంహెచ్ఓ చేతులు అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్స్, లెప్రసీ, క్షయ నివారణ అధికారిణి కె.రాణి, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ సూర్యనారాయణ, డీఐఓ అచ్యుతా కుమారి, డీఎంఓ మణి , పీఓఎన్‌సీడీ డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ సంతోష్‌కుమార్, నర్సింగ్ విద్యార్థులు, వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్ఓ జీవనరాణి

లలితకు మరో బంగారు పతకం

గుమ్మలక్ష్మీపురం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో ఈనెల 22, 23 తేదీల్లో జరిగిన సెకండ్ కేలో పేరా గేమ్స్‌లో గుమ్మలక్ష్మీపురం మండలంలోని గొల్లలంకకు చెందిన గిరిజన బాలిక లలిత అంధుల గ్రూప్‌లో బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. 200 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం, 400 మీటర్ల పరుగు పందెంలో సిల్వర్ పతకాన్ని సాధించింది. ఆమె జాతీయ, అంతర్జాతీయ స్థాయి పరుగుపందెం పోటీల్లో ఇప్పటికే అనేక పతకాలను సాధించింది.

బంగారు పతకం సాధించిన లలిత




ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీసులతో మాట్లాడుతున్న ఏఎస్పీ అంకిత

గ్రామ దేవత పండుగ ఏర్పాట్లపై ఆరా

సాలూరు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): సాలూరు గ్రామదేవత శ్యామలాంబ అమ్మవారి పండగ ఏర్పాట్లను ఏఎస్పీ అంకితా సురాణా సోమవారం పరిశీలించారు. ముందుగా శ్యామలాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆమె నాయుడువీధిలో జరుగుతున్న సిరిమాను తయారీ, అంజలి రథం పనులను పరిశీలించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అక్కేన అప్పారావుతో పాటు సభ్యులతో దీనిపై చర్చించారు. పట్టణంలో ఏయే మార్గాలలో సిరామను తిరుగుతుందనే విషయమై రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. అనంతరం పట్టణ సీఐ అప్పలనాయుడు, రూరల్ సీఐ రామకృష్ణతో కలిసి మాట్లాడారు. పండుగకు సంబంధించి పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని ఆమె సూచించారు.

'ఉపాధి' కోసం ఎదురుచూపు

● లక్ష్మీదాంలో మూడు నెలలుగా సాగని పనులు
● ఫీల్డ్ అసిస్టెంట్ లేకపోవడమే కారణం ● ఇబ్బంది పడుతున్న వేతనదారులు

గంట్యాడ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): గ్రామంలోని ఎక్కువ మంది పనులు కల్పించాలని కలెక్టర్ అంబేడ్కర్ ఆదేశిస్తున్నారు. ఉపాధి హామీ సిబ్బంది రోజు వారి లక్ష్యాలు విధిస్తున్నారు. అయితే లక్ష్మీదాం గ్రామంలోని అందుకు భిన్నంగా పరిస్థితి ఉంది. ఉపాధి హామీ పనులు చేయడం కోసం వేతనదారులు సిద్ధం ఉన్నా పనులు చేయించే వారే కరువయ్యారు. దాంతో మూడు నెలల నుంచి పనులు జరగడంలేదు. పర్యవసానంగా వేతనదారులు ఇబ్బంది పడుతున్నారు. ప్రధానంగా గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ విధులు దూరంగా ఉండటం వల్ల వేతనదారులతో పనులు చేయించేవారు లేకపోవడమే ఇందుకు కారణం. గ్రామంలో సుమారు 800 మంది వేతనదారులు ఉన్నారు. వీరిలో ప్రస్తుతం మేట్లు ద్వారా సుమారు 100 నుంచి 200 మంది పనులు చేస్తున్నారు. మిగిలిన వారితో పనులు చేయించే వారు లేరు. గ్రామంలోని 11న గ్రామానికి చెందిన జి.సత్యనారాయణ కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. అతడిపై విచారణ చేపట్టిన అనంతరం 2022 ఏప్రిల్ 26న విధులు నుంచి తప్పించారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక గత ఏడాది జూన్ 29న ఫీల్డ్ అసిస్టెంట్‌కు రూ.3 వేలు పెనాల్టీ విధించి వేసి తిరిగి పోస్టింగ్ ఇచ్చారు. ఆగస్టు 27న విధుల్లో చేరిన అతడు అక్టోబరు వరకూ వేతనదారులకు పనులు కల్పించారు. అయితే నవంబరు నుంచి విధులకు అతడు హాజరు కావడంలేదు. అప్పటి నుంచి దాదాపు 200 మంది వేతనదారులకు మేట్లు మాత్రమే పనులు కల్పిస్తున్నారు. మిగిలిన వారికి పనుల్లేవు. ఇదే విషయం ఏపీవో సుందరరావు వద్ద ప్రస్తావించగా గ్రామంలోని కొంతమందితో పనిచేయిస్తున్నామని, ఫీల్డ్ అసిస్టెంట్ లేకపోవడంతో దాదాపు రూ.2 కోట్ల విలువైన 34 పనులను గుర్తించారు. అయినప్పటికీ పనులు కొనసాగించే పరిస్థితి ఇక్కడ లేదు.

ఇక్కడ గతంలో పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతి పాల్పడుతున్నారంటూ 2021 ఆగస్టు మిగిలిన వారితో పని చేయించే అవకాశం లేకుండాన్నారు. ఉన్నత అధికారులకు ఇప్పటికే లేఖ రాశామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు చేపడతామన్నారు.


ఉపాధి పనులకు హాజరైన వేతనదారులు (ఫైల్)

వియ్యంపేట పీహెచ్‌సీకి అవార్డు

కొత్తవలస, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): క్షయ వ్యాధి నివారణ కోసం విస్తృత ప్రచారం నిర్వహించిన మండలంలోని వియ్యంపేట పీహెచ్‌సీ ఉత్తమ పెర్ఫార్మెన్స్ అవార్డు వచ్చిందని వైద్యాధికారి గోపాలకృష్ణ తెలిపారు. ప్రపంచ టీబీ డే సందర్భంగా ఈ అవార్డును డీఎంహెచ్‌ఓ జీవనరాణి, జిల్లా క్షయ నివారణాధికారి రాణి చేతుల మీదుగా వైద్యాధికారి సింహాద్రినాయుడు తీసుకున్నారని తెలిపారు. ఉత్తమ హెల్త్ అసిస్టెంట్‌గా ఎల్.సత్యారావుకు కూడా అవార్డు లభించిందన్నారు.

కాలువ పనులు ప్రారంభం

జామి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం జామిలోని పలువు కాలువ అభివృద్ధి పనులను సోమవారం ఎమ్మెల్యే లలితకుమారి ప్రారంభించారు. గడిచిన కొంతకాలంగా కాలువ అభివృద్ధికి నోచుకోలేదని, సాగునీటి ఇబ్బంది పడుతున్నామని రైతులు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఎమ్మెల్యే స్పందించారు. కాలువ అభివృద్ధి నిధులు మంజూరు చేయించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు, రైతులు ఉన్నారు.

గ్రామీణ రహదారులకు మోక్షం

వంగర, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే గ్రామీణ రహదారులు మోక్షం కలిగిందని టీడీపీ నాయకులు ఎల్.కృష్ణమూర్తి, ధనలక్ష్మి, అప్పలనాయుడు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలోని బాగెమ్మపేట రహదారికి రూ.3 కోట్లు, బంగారువలస రహదారికి రూ.64 లక్షలు, జగన్నాధవలస రహదారికి రూ.28 లక్షలు, మద్దువలస రహదారికి రూ.17 లక్షలు, రాజులగుమ్మడ రహదారికి రూ.48 లక్షలు, బంగారు వలస-అరికె గుమ్మడ రహదారులకు రూ.68 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. త్వరలో ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ రహదారి పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు.

ఆశీలు పాట వాయిదా

గజపతినగరం, మార్చి 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని పురిటిపెంటలో రోజువారీ ఆశీలు వేలం పాట వాయిదా పడినట్టు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం గ్రామ సచివాలయంలో సర్పంచ్ విజయలక్ష్మి, గ్రామ పెద్దల సమక్షంలో ఆశీలు పాట నిర్వహించారు. స్వర్ణకారి పాట రూ.2.20 లక్షలుగా అధికారులు నిర్ణయించి పాట మొదలు పెట్టారు. అయితే పురిటిపెంట గ్రామానికి చెందిన 13 మంది పాటలో పాల్గొన్నారు. అందులో తాడ్డి పైడిరాజు రూ.1.80 లక్షలకు పాట పాడారు. అయితే ప్రభుత్వం నిర్దేశించిన పాటకు రూ.40 వేలు తక్కువ కావడంతో ఆశీలు పాటను ఈనెల 26కి వాయిదా వేసినట్టు ఈవో తెలిపారు.

భూమి కబ్జాపై ఫిర్యాదు

గరివిడి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): గరివిడి పట్టణంలో ప్రధాన రహదారిని ఆనుకుని ఏపీజీబీ బ్యాంకు పక్కన ప్రభుత్వ స్థలాన్ని కొంత మంది ఆక్రమించుకుంటున్నారని గరివిడి పట్టణ టీడీపీ నేతలు జి.సత్తిరాజు, వర్రిరాజు, కె.నారప్పడు, టి.రామకృష్ణ చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావుకు ఫిర్యాదు చేశారు. నేతల ఫిర్యాదుపై ఎమ్మెల్యే స్పందించారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ఆక్రమ నిర్మాణాన్ని ఆపాలని ఆదేశించారు.

టెన్త్ పరీక్ష కేంద్రాల్లో తనిఖీలు

రేగిడి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సంకిలి, ఉంగరాడమెట్ట, బూరాడ హైస్కూల్‌లోని టెన్త్ పరీక్ష కేంద్రాల్లో సోమవారం ప్రత్యేక స్క్వాడ్‌లు మెరుపు తనిఖీలు నిర్వహించాయి. వీటిలో ఓ కేంద్రంలో మాస్ కాపీయింగ్ జరుగుతుందన్న ఫిర్యాదుల మేరకు మెరుపు తనిఖీలు నిర్వహించినట్టు సమాచారం.

ఏనాటి బంధమో..

కుక్కపిల్లకు పాలిస్తున్న మేక
లక్ష్మీపురంలో మూగజీవుల స్నేహబంధం



రేగిడి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్ష్మీపురంలో రామారావు రామకు చెందిన మేకలు మందలో ఒక మేక కుక్కపిల్లకు రోజూ పాలు ఇస్తోంది. మూడు నెలలుగా కుక్కపిల్ల మేక పాలు ఇస్తుండటం. దూరమైనా వారు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మానవత్వం లోపిస్తున్న రోజుల్లో రెండు మూగజీవాల స్నేహబంధం కొనసాగించడం చర్చనీయాంశంగా మారింది.

పీజీఆర్ఎస్‌కు 275 వినతులు

విజయనగరం కలెక్టరేట్ మార్చి 24 (ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యలు పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు 275 వినతులు అందాయి. జేసీ సేతు మాధవన్, డీఆర్‌వో శ్రీనివాసమూర్తి వినతులు స్వీకరించారు. ఫిర్యాదులో రెవెన్యూ శాఖకు 117, మున్సిపలేకు 17, ఉపాధి హామీకి 11, దేవదాయ శాఖకు 46, పోలీసు శాఖకు 31, డీఆర్‌డీఏకు 19, డీపీఓకి 10, విద్యుత్ సమస్యలపై 5, వైద్య ఆరోగ్య శాఖకు 5, పాఠశాల విద్యాశాఖకు 4 చొప్పున వినతులు అందాయి.


వినతులు స్వీకరిస్తున్న జేసీ, డీఆర్‌వో

సమస్యలు చట్టపరిధిలో పరిష్కరించండి: ఎస్పీ

విజయనగరం క్రైం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పరిధిలో బాధితుల సమస్యలను చట్ట పరిధిలో తక్షణమే పరిష్కరించాలని ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా 42 ఫిర్యాదులను స్వీకరించారు. సంబంధిత ఫిర్యాదులపై పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఫిర్యాదు దారుల సమస్యలను సానుకూలంగా స్పందించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎస్పీ సౌమ్యలత, సీఐలు శంకరరావు, వీరరావు, ఆర్ఐలు రమేశ్ చౌదరి, ఎస్ఐ రాజేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు, రేపు ఏపీపీఎస్సీ పరీక్షలు: డీఆర్‌వో

విజయనగరం కలెక్టరేట్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్, డిప్యూటీ డీఈవో ఉద్యోగాలకు ఈనెల 25, 26 తేదీల్లో పరీక్షలను పక్కాగా నిర్వహించాలని డీఆర్‌వో ఎస్.శ్రీనివాసమూర్తి అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు తన చాంబర్‌లో సోమవారం సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకూ, మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకూ పరీక్ష జరుగుతుందన్నారు. జిల్లాలో ఎంవీజీఆర్ కళాశాల, అయాన్ డిజిటల్, లెండి ఇంజినీరింగ్ కళాశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పరీక్షకు హాజరు కానున్న అభ్యర్థులకు ఉదయం 8 నుంచి 9 గంటల వరకూ, మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల వరకూమాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఉంటుందన్నారు. సెల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ వాటిలు, పరికరాలను అనుమతించమన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద తగిన పోలీసు బందోబస్తు, వైద్య శిబిరాలు, తాగునీరు సదుపాయాన్ని ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో ట్రాన్స్‌కో ఎస్ఈ లక్ష్మణరావు, పరీక్షల సూపరింటెండెంట్ భాస్కరరావు, ఏపీపీఎస్సీ సెక్షన్ అధికారి బాలరాజు ఉన్నారు.


మాట్లాడుతున్న డీఆర్‌వో శ్రీనివాసమూర్తి

కార్యకర్తల సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్

విజయనగరం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): టీడీపీ కార్యకర్తల రాజకీయ, వ్యక్తిగత సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో టీడీపీ జిల్లా కార్యదర్శి ఐవీపీ రాజుతో కలిసి గ్రీవెన్స్ నిర్వహించారు. 20 వినతులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ కార్యకర్తలు గ్రీవెన్స్‌కు వచ్చిన సమస్యలను ఆయా ప్రాంతాల పరిధిలోని ప్రజాప్రతినిధులకు తెలియ చేసి అధికారుల ద్వారా సమస్యలు పరిష్కారం అయ్యేటట్టు చూస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు కనకల మురళీమోహన్, ప్రసాదుల ప్రసాద్, కొండపల్లి భాస్కరనాయుడు, బంగారు బాబాజీ తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో 70 కుటుంబాల చేరిక


పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న ఎమ్మెల్యే నాగమాధవి

నెల్లిమర్ల/ డెంకాడ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): నెల్లిమర్ల, డెంకాడ మండలాల పరిధిలో 70 కుటుంబాలు సోమవారం ఎమ్మెల్యే లోకం నాగమాధవి సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. నెల్లిమర్ల మండలంలోని బొప్పడాం పంచాయతీ బుచ్చన్నపేట గ్రామానికి చెందిన 30 కుటుంబాలు, డెంకాడ మండలంలోని వెదుళ్లవలస పంచాయతీ గొడ్డుపాలెం గ్రామానికి చెందిన 40 కుటుంబాలు వైసీపీని వీడి జనసేన పార్టీలో చేరాయి. అందరికీ ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కోరాడ రమేశ్, కరుమజ్జి గోవింద్, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

బంగారయ్యకు జాతీయ పురస్కారం

నెల్లిమర్ల, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తంగుడుబిల్లి ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు శివకు బంగారయ్యకు సర్వేపల్లి రాధాకృష్ణ జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించింది. హైదరాబాద్‌లో ఆదివారం రాత్రి సర్వేజన సుఖినోభవంతు సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని తెలంగాణా రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్, తెలంగాణ హైకోర్టు రిటైర్డ్ జడ్జి డాక్టర్ చంద్రయ్య, సంస్థ వ్యవస్థాపక ఛైర్మన్ ఈ.ఎస్.సూర్యనారాయణ పురస్కారాన్ని అందజేశారు. పురస్కారంతో పాటు ఉపాధ్యాయ రత్న అవార్డు ప్రదానం చేశారు.

'కొల్లకు సముచిత స్థానం కల్పించండి'

రాజాం రూరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): టీడీపీ సీనియర్ నాయకుడు, తూర్పుకాపు కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కొల్ల అప్పలనాయుడుకు సముచితస్థానం కల్పించాలన్న డిమాండ్ రాజాం నియోజకవర్గం అంతటా వినిపిస్తోంది. అలాగే సీనియర్ నేత కొల్ల అప్పలనాయుడుకు తగిన గుర్తింపునివ్వాలని ఐదేళ్ల శాసనసభ ఆవరణలో జిల్లాకు చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. నాలుగు దశాబ్దాలుగా పార్టీకి కొల్ల చేసిన సేవలను ఆయనకు వివరించారు. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సారథ్యంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్, బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన.. లోకేశ్‌ను కలిసి అప్పలనాయుడుకు మద్దతు ప్రకటించారు. స్పందించిన మంత్రి లోకేశ్ అప్పలనాయుడు కోసం తనకంతా తెలుసని, తగిన సమయంలో తగు గుర్తింపునిస్తానని హామీ ఇచ్చారు. ఇదిలా ఉంటే అధిష్ఠానం ఆదేశాల మేరకు కొంతమంది పార్టీ పెద్దలు ఇటీవల మామిడిపల్లిలో పర్యటించి అప్పలనాయుడు కోసం ఆరా తీసి, సమాచారాన్ని అధిష్ఠానానికి వివరించినట్టు విశ్వసనీయంగా తెలుస్తోంది.


మంత్రి లోకేశ్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోండ్రు

మెరుగైన వైద్య సేవలందించండి: కళా

చీపురుపల్లి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని, వారికున్న నమ్మకాన్ని నిలబెట్టాలని ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు హితవు పలికారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో సోమవారం సలహా సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముందుగా ఆసుపత్రిలోని వార్డులో కలియదిరిగారు. రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో నెలవారీ ఓపీ, ప్రసవాలు, రక్తనిధి, ఎక్స్‌రే ప్లాంట్ పనితీరుతదితరాలను తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాసుపత్రులపై ప్రజలకున్న నమ్మకాన్ని వైద్యులు నిలబెట్టాలన్నారు. ఆసుపత్రిలో పారిశుధ్య పరిస్థితులు మెరుగ్గా ఉండాలన్నారు. వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ అయినప్పటికీ వైద్యుల చాలినన్ని, రోగులకు అవసరమైన బెడ్స్ లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, రేడియాలజిస్ట్ పోస్టు ఖాళీగా ఉందని, ప్రహరీ, బోరు అవసరమని సూపరింటెండెంట్ డా.సుధీర్.. ఎమ్మెల్యేకు వివరించారు. సమావేశంలో కమిటీ సభ్యులు ఇజ్జరోతు రాంబాబు, వెంపటాపు లక్ష్మనాయుడు, డా.ఆర్.విజయసారధి రావు, ఆరతి సాహు, రౌతు కామునాయుడు, దన్నాన రామచంద్రుడు, జనసేన ఇన్‌ఛార్జి విసినిగిరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కళావెంకటరావు

నీటి కుంటలతో గ్రామాలు సస్యశ్యామలం

రాజాం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): నీటి కుంటలతో గ్రామాలు సస్యశ్యామలం కానున్నాయని, ప్రతి రైతు నీటికుంటలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ సూచించారు. ఒమ్మి పంచాయతీ పరిధిలోని కొత్తపేటలో నిర్మించే నీటి కుంటల పనులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలం ఎం.జోగివలస గ్రామానికి చెందిన బూరాడ చాంది రాంప్రసాద్‌కు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.1.18 లక్షల చెక్కును ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. రేగిడి మండలం కొడిశ గ్రామానికి చెందిన గురవాన సింహాద్రి అనారోగ్యంతో వివిధ ఆసుపత్రుల్లో చికిత్స అనంతరం రూ.99,485 సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కోండ్రు జగదీశ్, నంది సూర్యప్రకాశరావు, ఇద్దు విష్ణుమూర్తి, సుమల మస్తురావు, గురవాన నారాయణరావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ కృష్ణంరాజు పాల్గొన్నారు.


పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోండ్రు

రోడ్లు, కాలువలకు రూ.51.44 కోట్లు

రాజాం రూరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని రాజాం, ఎస్.కోట నియోజకవర్గాల పరిధిలోని ఎనిమిది మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.51.44 కోట్లు మంజూరయ్యాయి. గ్రామాల్లో బీటీ రహదారులు, సీసీ రోడ్లు, కాలువల నిర్మాణాలకు జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిధులను వెచ్చించనున్నారు. ఇప్పటికే పరిపాలనాపరమైన ఆమోదం లభించింది. రాజాం నియోజకవర్గంలోని రాజాం, వంగర, సంతకవిటి మండలాలలో 19 పనులకు రూ.18.21 కోట్లు, ఎస్.కోట మండలంలో 134 పనులకు రూ.33.23 కోట్లు నిధులు మంజూరయ్యాయి. రాజాం నియోజకవర్గంలో రాజాం మండలంలో నాలుగు పనులకు రూ.321 లక్షలు, వంగర మండలంలో ఏడు పనులకు రూ.602 లక్షలు, సంతకవిటి మండలంలో ఎనిమిది పనులకు రూ.898 లక్షలు నిధులు కేటాయించారు. ఎస్.కోట నియోజకవర్గంలో జామి మండలంలో నాలుగు పనులకు రూ.530 లక్షలు, కొత్తవలస మండలంలో 17 పనులకు రూ.652.85 లక్షలు, ఎల్.కోట మండలంలో 46 పనులకు రూ.1418 లక్షలు, ఎస్.కోట మండలంలో 63 పనులకు రూ.593 లక్షలు, వేపాడ మండలంలో నాలుగు పనులకు రూ.190 లక్షల పనులకు సంబంధించి ఈనెల 22న కలెక్టర్ అంబేడ్కర్ పరిపాలనాపరమైన అనుమతులిచ్చారు. ఉపాధిహామీ పథకం కింద కలెక్టర్ అంబేడ్కర్ నిధులు మంజూరు చేశారని, మండల పరిషత్ ఆమోదంతో గ్రామస్థాయిల పనులు ప్రారంభం కానున్నాయని రాజాం ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ

● గ్రేహౌండ్స్ దళాల శిక్షణ కేంద్రం ఏర్పాటుకు గిరిజనుల అంగీకారం

కొత్తవలస, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రెల్లి రెవెన్యూ పరిధిలో 529 ఎకరాల ప్రభుత్వ భూముల్లో గ్రేహౌండ్స్ దళాల శిక్షణ కేంద్రం ఏర్పాటుకు గిరిజనులు అంగీకరించారు. సోమవారం అప్పన్నదొరపాలెంలో ప్రజాభిప్రాయ సేకరణను అధికారులు గ్రామసభ నిర్వహించారు. సభ గందరగోళం మధ్య ప్రారంభమైంది. గ్రామసభకు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి విచ్చేసి.. అప్పన్నదొరపాలెం, జోడు మెరక, తమ్మన్నమెరక గ్రామాలకు చెందిన ప్రజలకు నచ్చచెప్పడంతో వారు శాంతించారు. తాము కోల్పోయిన భూములకు సంబంధించి భూమి ఇవ్వాలని, తమ భూముల్లోని జీడి, మామిడి తోటలకు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ఇస్తామన్న ఇంటి స్థలాలకు సంబంధించిన పట్టాలను ఇప్పి స్థలం చూపించడంతో కాకుండా ఇళ్లను కూడా నిర్మించాలని కోరారు. డిమాండ్‌లను లిఖిత పూర్వకంగా ఇస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆర్డీవో దాట్ల కీర్తి సమక్షంలో గ్రామస్థులు, పెద్దలు, సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు సంతకాలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.నీలకంఠరావు, సర్పంచ్ జోడు రాములమ్మ, ఎంపీటీసీ సభ్యుడు ఉగ్గిన గురునాయుడు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే లలితకుమారి

చికిత్స పొందుతూ యువకుడి మృతి

బోగాపురం, మార్చి24(ఆంధ్రజ్యోతి): బోగాపురం జాతీయ రహదారిపై ప్రమాదానికి గురైన పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండకు చెందిన తీగల నానికుమార్(22) చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్టు ఎస్ఐ వి.సూర్యకుమారి తెలిపారు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం... పాలకొండకు చెందిన నానికుమార్ కారు డ్రైవింగ్, పెయింటింగ్ చేయడం జీవనాధారంగా చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. డ్రైవర్ కావాలని సమాచారం రావడంతో నానికుమార్ ఈనెల 23న ద్విచక్ర వాహనంపై విశాఖ వెళ్తూ భోగాపురం సమీపంలో ప్రమాదవశాత్తు డివైడర్‌ను ఢీకొట్టాడు. దాంతో నానికుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో చికిత్స నిమిత్తం తగరపువలస ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి తల్లి తీగల విజయకుమారి, అన్నయ్య, చెల్లి ఉన్నారు. మృతుడి అన్నయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ సూర్యకుమారి తెలిపారు.

డ్రైవర్ నిర్లక్ష్యం: వ్యక్తికి తీవ్ర గాయాలు

సంతకవిటి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సిరిపురంలో ఒక రైతు వంట పొలాన్ని ఎత్తు చేసుకునే క్రమంలో మట్టిని ఎక్స్‌కవేటర్‌తో తీసే క్రమంలో డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. సిరిపురానికి చెందిన కర్రి గోవిందరావు తన పొలాన్ని ఎత్తు చేసుకునేందుకు ఒక పొలం నుంచి మరో పొలానికి మట్టి తరలించే ఏర్పాటు చేశారు. ఎక్స్‌కవేటర్ డ్రైవర్ మట్టిని వేస్తుండగా ట్రాక్టర్ డ్రైవర్ రాంబు అక్కడే ఉండగా ట్రాక్టర్ దిగి తీశారు. ఎక్స్‌కవేటర్ డ్రైవర్ దాన్ని గమనించకుండా బకెట్ కిందకి దించడంతో ట్రాక్టర్ డ్రైవర్ నారాయణరావు నడుముపై బలంగా తగిలింది. అతడిని 108 వాహనంలో శ్రీకాకుళం తరలించారు. నారాయణరావు పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు తెలిపారు. సంతకవిటి పోలీసులు కేసు నమోదు చేశారు.

పెండింగ్ బిల్లుల కోసం కాంట్రాక్టర్ల ఆందోళన

విజయనగరం కలెక్టరేట్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ కాంట్రాక్టర్లు కలెక్టరేట్ ఎదుట సోమవారం ఆందోళన చేశారు. రోడ్డును ఊడుస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆల్తాడ చిన్నంనాయుడు మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకూ ఎన్ఆర్ఈజీఎస్ పనులకు సంబంధించిన బిల్లులు రావల్సి ఉందన్నారు. బిల్లులు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లోని బిల్లులు తక్షణమే చెల్లించాలని కోరారు. అనంతరం కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం సమర్పించారు.


రోడ్డును శుభ్రం చేస్తున్న కాంట్రాక్టర్లు

దీపు హత్యపై థర్డ్ జెండర్స్ నిరసన

విజయనగరం కలెక్టరేట్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లిలో దీపు హత్యపై థర్డ్ జెండర్స్ గళమెత్తారు. హిజ్రాపై జరిగిన దాడి సరైనది కాదంటూ ఆందోళన వ్యక్తం చేశారు. దీపు హత్యకు కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట హెల్పింగ్ హ్యాండ్స్ హిజ్రా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. దీపు కుటుంబానికి ప్రభుత్వం పరిహారం చెల్లించాలన్నారు. ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్ విభాగాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. అనంతరం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ హిజ్రా అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కొండబాబు, అధ్యక్షురాలు మీనాకుమారి తదితరులు ఉన్నారు.


ఆందోళన చేస్తున్న థర్డ్ జెండర్స్

ఫోర్జరీ డాక్యుమెంట్ల కేసులో వ్యక్తి అరెస్టు

నెల్లిమర్ల, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ఫోర్జరీ డాక్యుమెంట్లను సృష్టించి తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించి మోసం చేసిన వ్యవహారంలో మండలంలోని తమ్మాపురం గ్రామానికి చెందిన జి.శ్రీనివాసరావును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు నెల్లిమర్ల ఎస్ఐ బి.గణేశ్ తెలిపారు. తమ్మాపురం గ్రామంలో శ్రీనివాసరావుకు చెందిన 1.52 ఎకరాల భూమిని తొలుత జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో తనఖా పెట్టి అదే భూమిపై ఫోర్జరీ డాక్యుమెంట్ సృష్టించి విశాఖకు చెందిన పైడి అమ్మినాయుడుకు అమ్మకం చేశాడన్నారు. ఎప్పటికీ భూమిని అప్పగించకపోవడంతో పైడినాయుడు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేసి నిందితుడు శ్రీనివాసరావును సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. అదే భూమిని కొంత భాగాన్ని తన బావ ద్వారా నకిలీ డాక్యుమెంట్ గిఫ్ట్ డీడ్ చేశాడని, అలాగే రెండు ఫైనాన్స్ సంస్థల వద్ద రుణాలు పొందాడని ఎస్ఐ తెలిపారు.

'ఒకే మైనింగ్ విధానం అమలు చేయండి'

వేపాడ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా ఒకే మైనింగ్ విధానాన్ని అమలు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు చల్లా జగన్ డిమాండ్ చేశారు. మండలంలోని బొద్దాంలో టోల్ గేట్లకు వ్యతిరేకంగా సోమవారం రైతులు, ట్రాక్టర్ యజమానులు, ఎక్స్‌కవేటర్ యజమానులు చేపట్టిన ఆందోళనలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మద్దిల రమణ, చలుమూరి శ్యామ్, చిలకాని ముత్యాలు, గేదెల శ్రీను, దూర్జాటి నరేష్, జనరెడ్డి శ్రీను, దళాయి శివ, మజ్జి గంగరాజు, ద్వారపూడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

27న వైస్ ఎంపీపీ ఎన్నిక

భోగాపురం, మార్చి24 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 27న వైస్ ఎంపీపీ ఎన్నిక నిర్వహించనున్నట్టు ఎన్నికల ప్రొసైడింగ్ అధికారి, డిప్యూటీ జెడ్పీ సీఈవో ఆర్.వెంకటరమణ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైస్ ఎంపీపీ పదవికి సత్యవతి రాజీనామా చేయడంతో ఆ పదవి ఖాళీ అయిందన్నారు. వైస్ ఎంపీపీ పదవి కోసం 27న ఉదయం 11 గంటల లోపు నామినేషన్ వేయవచ్చన్నారు. 26న ఆయా పార్టీలు విప్ జారీ చేస్తాయన్నారు. ఎన్నిక సందర్భంగా 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఆయనతో పాటు ఏవో కామేశ్వరరావు ఉన్నారు.

60 మంది ఓటర్లకు ఇద్దరు కేవీఎస్‌లు

లక్కవరపుకోట, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): 60 మంది ఓటర్లకు ఇద్దరు కుటుంబ సాధికార సారధులను (కేవీఎస్) నియమించాలని టీడీపీ మండల అధ్యక్షుడు కొత్యాకుల మల్లునాయుడు తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే లలితకుమారి నివాసంలో ఏర్పాటు చేసిన పార్టీ నేతలు, కార్యకర్తల సమావేశంలో ఆయన పార్టీ సూచనలను వివరించారు. పార్టీ సీనియర్ నాయకులు విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం కమిటీ ఈశ్వరరావు మాట్లాడుతూ కుటుంబ సాధికార సారధి నియామకంలో తప్పనిసరిగా మహిళకు 50 శాతం ప్రాధాన్య మివ్వాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లు రమణమూర్తి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'చర్చి భూములను పాదర్ అమ్మేశారు'

రాజాం రూరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): రాజాం మండలం గడి ముడిదాంలో ఆర్‌సీఎం చర్చికి సంబంధించిన 37.16 ఎకరాలను గతంలో చర్చి పాదర్ అమ్మేశారని శ్రీకాకుళానికి చెందిన దయానిస్ సొసైటీ ప్రతినిధులు ఆరోపించారు. రాజాంలోని ఆర్‌సీఎం చర్చి ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సొసైటీ ప్రతినిధులు దూసి దేవరాజ్, దాస్సన్ అల్లం విజయరెడ్డి, బోగి బాలప్పలరాజ్, తుమ్మా డొమనిక్ తదితరులు మాట్లాడారు. గడిముడిదాంలో చర్చి పేరిట ఉన్న సర్వే నెంబర్ 392లో 1వేల 21.61 ఎకరాలు, సర్వే నెంబర్ 392/3లో 15.55 ఎకరాలను తన పేరిట మా ర్చుకుని విశాఖ జిల్లా కొంకోట మండలం ఎదురుపల్లి గ్రామానికి చెందిన వారికి అమ్మేశారని ఆరోపించారు. ఈ భూముల వ్యవహారం న్యాయస్థానం పరిధిలో ఉందన్నారు. ఈనెల 29న జేసీ సమక్షంలో చర్చలు జరిపాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించి ఆక్రమంగా అమ్మకాలు చేశారన్నారు. సమావేశంలో పలు చర్చిల పాదర్లు యజ్ఞల ఐసాక్, కమ్మరెడ్డి డామన్, జయపాల్, పెద్దింటి సుందర్రావు, మరియదాస్, జేమ్స్, ఆల్బర్ట్ తదితరులున్నారు.

బాలల న్యాయ మండలిలో సభ్యుల నియామకానికి దరఖాస్తులు

పార్వతీపురం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో బాలల సంక్షేమ సమితి, బాలల న్యాయ మండలిలో సభ్యుల నియామకానికి అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని అదనపు జిల్లా పర్యవేక్షణ అధికారి బీవీ రవికుమార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పూర్తి నోటిఫికేషన్, అర్హతల వివరాలు, దరఖాస్తు ఫారం https://wdcw.ap.gov.in అనే వెబ్‌సైట్ నుంచి పొందవచ్చునన్నారు. అర్హత గల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి వివరాలు, దరఖాస్తు డౌన్‌లోడ్ చేసుకుని ఏప్రిల్ 9వ తేదీలోగా డైరెక్టర్, బాలల సంక్షేమం, సంస్కరణల సేవలు, వీధి బాలల సంక్షేమశాఖ, విజయవాడ చిరునామాకు పంపాలన్నారు. మరిన్ని వివరాలకు 9100045398 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

ఎస్‌జీటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

పార్వతీపురం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా బలహీన వర్గాలకు అభ్యర్థులకు సెకెండ్రీ గ్రేడ్ టీచర్ పరీక్షకు ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సాధికారిత అధికారి ఎస్.కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డీఎస్సీ పరీక్షకు ఆన్‌లైన్ ద్వారా శిక్షణా తరగతులను నిర్వహిస్తామని చెప్పారు. అభ్యర్థులు డిగ్రీ మార్క్‌లిస్ట్, కుల, ఆదాయ, స్థానికత తెలిపే ధ్రువీకరణ పత్రాలు, టీఈటీ మార్క్‌లిస్ట్ జిరాక్స్, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు దరఖాస్తుతో జత చేయాలన్నారు. మరిన్ని వివరాలకు 9701786751, 9700112711 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు

పార్వతీపురం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): పార్వతీపురం ఐసీడీఎస్ ప్రాజెక్టులో రెండు అంగన్‌వాడీ సహాయకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఐసీడీఎస్ శిశు అభివృద్ధి పథక అధికారి బి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పార్వతీపురం రెల్లివీధి 25వ వార్డులో ఒకటి (ఎస్సీ), 4వ వార్డులో ఒకటి (బీసీ'డీ') పోస్టులు ఖాళీగా ఉన్నట్టు చెప్పారు. 2024 జూలై 1వ తేదీ నాటికి 21-35 సంవత్సరాల మధ్య వయసు ఉండి 10వ తరగతి ఉత్తీర్ణులై స్థానికంగా ఉన్న వివాహిత మహిళా అభ్యర్థులు ఈ పోస్టులకు అర్హులన్నారు. ఆసక్తి ఉన్న మహిళలు తమ దరఖాస్తులను ఈనెల 31వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా ఐసీడీఎస్ ప్రాజెక్టు, పార్వతీపురం కార్యాలయానికి అందించాలన్నారు. ఇంటర్వ్యూ తేదీ, స్థలం త్వరలో తెలియజేస్తామన్నారు.

సామూహిక ఉపనయన శివదీక్షకు ఆహ్వానం

పార్వతీపురం టౌన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని కొత్తవలస శ్రీకన్యకా పరమేశ్వరి కళింగ వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న నిర్వహించనున్న సామూహిక ఉపనయన శివ దీక్షకు ఆహ్వానిస్తున్నట్టు ఆ సంఘ కమిటీ సభ్యులు తెలిపారు. 14వ తేదీన శ్రీవిశ్వావసు నామ సంవత్సరం చైత్ర బహుళ విదియ సోమవారం స్వాతీ నక్షత్రయుత వృషభ లగ్నమందు ఉదయం 8.25 గంటలకు, అలాగే 11.25 గంటలకు ఉపనయన కార్యక్రమం జరగుతుందన్నారు. సామూహిక ఉపనయన శిక్ష దీక్ష చేయించుకొనే వారు 9440341420, 9440127316, 9441954906, 9642182080 నంబర్లను సంప్రదించాలని కోరారు.

రేపు అటవీ ఉత్పత్తులకు అడ్వాన్స్ టెండర్

సీతంపేట రూరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): సీతంపేట ఐటీడీఏ ఆధ్వర్యంలోని గిరిజన సహకార సంస్థ గిరిజనుల నుంచి సేకరించిన అటవీ ఉత్పత్తులకు అడ్వాన్స్ టెండర్ నిర్వహించేందుకు ఆసక్తి కలిగిన టెండర్‌దారులను ఆహ్వానిస్తున్నట్టు ఐటీడీఏ పీవో సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అడ్వాన్స్ టెండర్ కార్యక్రమాన్ని ఈనెల 26వ తేదీన ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏలోని ఎస్ఆర్ శంకరన్ మీటింగ్ హాల్ వద్ద నిర్వహిస్తామని చెప్పారు. గిరిజనుల నుంచి సేకరించిన ఐదు వేల కొండచీపుర్లు, వంద క్వింటాళ్ల కుంకుడు కాయలు, వంద క్వింటాళ్ల పసుపు కొమ్ములకు అడ్వాన్స్ టెండర్లు నిర్వహిస్తామన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత


చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే జయకృష్ణ

పాలకొండ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైన బాధితులకు ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ సోమవారం పాలకొండలోని జనసేన కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేశారు. పట్టణంలోని గేదెలవారివీధికి చెందిన అలజంగి కౌశిక్‌కు రూ.86 వేలు, లుంబూ రువారివీధికి చెందిన శివకు రూ.67వేలు, ఎన్‌కేరాజపురానికి చెందిన ఇప్పిలి లక్ష్మీకి రూ.57వేలు, 18వ వార్డుకు చెందిన రెడ్డిరూన్సీకు రూ.50వేలు చెక్కులను అందించారు.

'ఉపాధి' పనులపై సామాజిక తనిఖీ



సామాజిక తనిఖీ నివేదికలు చదివి వినిపిస్తున్న సభ్యులు

సీతానగరం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సోమవారం 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.28.49 కోట్లతో చేపట్టిన ఉపాధి హామీ పనులపై డ్వామా పీడీ రామచంద్రరావు అధ్యక్షతన సామాజిక తనిఖీ వేదిక నిర్వహించారు. ఈసందర్భంగా 35 పంచాయతీల్లో జరిగిన పనులకుగాను వేతనాలు, మెటీరియల్‌కు గాను చెల్లించవలసిన నిధులకు సంబంధించిన నివేదికలను ఆడిట్ సభ్యులు చదివి వినిపించారు. ఉపాధి పనుల్లో భాగంగా చినంకలాం గ్రామానికి 600 మొక్కలు మంజూరు చేసి, నాటగా, కేవలం మూడు మొక్కలే ఉండడంతో చర్యలు తీసుకోవాలని నివేదిక సమర్పించారు. చినభోగిలి, బూర్జలలో నేమ్ బోర్డులు లేకపోవడంతో తనిఖీలో సీఆర్‌డీ అకౌంట్ చెల్లించారు. వివిధ గ్రామాల్లో ఫిర్యాదుల మేరకు ఉపాధి సమస్యలు ఈ నెలాఖరులోగా పరిష్కరించాలని డ్వామా పీడీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవణమ్మ, శ్రీరాంనాయుడు, జడ్పీటీసీ సభ్యులు బాబ్జీ, ఎంపీడీవో త్రివిక్రమరావు, ఎస్ఆర్‌పీ మాధవ, ఏపీవో భాను, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణానికి శుభరాట

సాలూరు రూరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): సీతారాముల కల్యాణ మహోత్సవానికి సాలూరు డబ్బివీధి రామమందిరం వద్ద సోమవారం కోటిశర్మ ఆధ్వర్యంలో శుభరాట వేశారు. ఈ పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


సీతారాముల కల్యాణానికి శుభరాట వేస్తున్న దృశ్యం

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

- జేసీ శోభిక
- పీజీఆర్ఎస్‌కు 98 అర్జీలు

పార్వతీపురం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని సంయుక్త కలెక్టర్ ఎస్ఎస్ శోభిక జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జేసీ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో కె.హేమలత, కేఆర్ఆర్‌సీ ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డితో కలిసి 98 మంది అర్జీదారుల నుంచి ఆమె వినతులు స్వీకరించారు. కార్యక్రమం అనంతరం జేసీ మాట్లాడుతూ అందిన అర్జీలకు ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలన్నారు. ఈసందర్భంగా దివ్యాంగురాలైన పాలకొండ మండలానికి చెందిన సుందరగిరి శ్రీజాభవానీ తనకు టచ్ ఫోన్ కావాలని ఇదివరకు వినతిపత్రాన్ని అందజేయడంతో ఆమెకు జేసీ టచ్‌ఫోన్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తోటపల్లి ఆక్రమణలపై ఫిర్యాదు

గరుగుబిల్లి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): తోటపల్లి వేంకటేశ్వరస్వామి దేవస్థానం పరిధిలోని ఆక్రమణలపై ఆలయానికి చెందిన వలంటీర్లు సోమవారం జిల్లా కేంద్రంలో డీఆర్వో కె.హేమలతకు ఫిర్యాదు చేశారు. స్పందించిన డీఆర్వో గరుగుబిల్లి తహసీల్దార్ పి.బాలకు రీసర్వే నిర్వహించి నివేదికలు అందించాలని ఆదేశించారు.

ఐటీడీఏ గ్రీవెన్స్‌కు 40 వినతులు

సీతంపేట రూరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ఇన్‌చార్జి పీవో సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 40 వినతులు వచ్చాయి. బర్న గ్రామానికి రేషన్ పంపిణీ చేయాలని ఆరిక చిన్నారావు కోరారు. కుశిమి బెన్నడుగూడలో తాగునీటి సమస్య తీర్చాలని కృష్ణారావు కోరారు. పెద్దగూడలో సామాజిక భవనం నిర్మించాలని, నవరసల్లేసు పీవోను కోరారు. డికెటి పట్టా, అడంగల్ కాపీ ఇప్పించాలని రాంప్రసాద్ కోరారు. ఇలా అనేక సమస్యలు పరిష్కారం కోరుతూ పీజీఆర్ఎస్‌కు వినతులు వచ్చాయి. గ్రీవెన్స్‌లో పీవోతో పాటు ఏపీవో చిన్నబాబు, ఈఈ రమాదేవి, పీహెచ్‌వో వెంకట్‌గణేష్, ఏపీడీ సత్యంనాయుడు, జీసీసీ బీఎంలు కృష్ణారావు, నరసింహులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.


పార్వతీపురం: ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న జేసీ

బాధితులకు సత్వర న్యాయం చేయాలి

- ఎస్పీ మాధవరెడ్డి

బెలగాం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దని, బాధితులకు సత్వర న్యాయం చేయాలని ఎస్పీ ఎస్‌వీ మాధవరెడ్డి ఆదేశించారు. సోమవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో పీజీఆర్ఎస్ నిర్వహించారు. పీజీఆర్ఎస్‌లో 13 ఫిర్యాదులు అందినట్లు ఎస్పీ తెలిపారు. బాధితులకు తగిన న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ తగాదాలు, నకిలీ పత్రాలు, అత్తారింటి వేధింపులు, అధిక వడ్డీలు, భూ వివాదాలు, సైబర్ క్రైం తదితర అంశాలపై ఎక్కువగా ఫిర్యాదులు అందినట్టు తెలిపారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగాలు ఇప్పిస్తామని..

రైల్వేలో ఉద్యోగాలు ఇప్పిస్తామని వీరఘట్టం మండలం విక్రంపురం గ్రామానికి చెందిన కె.మజ్జిగౌరు, విశాఖపట్నం డీఆర్ఎం ఆఫీస్‌లో పనిచేస్తున్న జి.సంతోష్‌కుమార్ డబ్బులు తీసుకున్నారని సీతంపేట గ్రామానికి చెందిన కొండగొర్రి చిరంజీవులు అనే గిరిజనుడు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. తన బంధువు కె.సునీల్ వారికి రూ.2.50 లక్షలు ఇచ్చారని, ఉద్యోగం ఇవ్వకపోగా ఫోన్ కూడా ఎత్తడం లేదని, తమకు న్యాయం చేయాలని ఆయన ఫిర్యాదు చేశారు.

వాహనాల ఫిట్‌నెస్ కేంద్రం ప్రారంభం


వాహనాల ఫిట్‌నెస్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయచంద్ర

సీతానగరం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): చినభోగిలి గ్రామంలో పార్వతీపురం మన్యం జిల్లాకు సంబంధించి ప్రభుత్వం అనుమతితో రాపిడ్ ఇన్సూరెన్స్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఫిట్‌నెస్ పరీక్ష కేంద్రాన్ని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ప్రారంభించారు. ఆర్టీవో అనుమతితో అన్ని రకాల నాలుగు చక్రాల వాహనదారులకు తక్కువ వ్యవధిలో ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించి ప్రభుత్వం నిర్ధారించిన రుసుముతో సర్టిఫికెట్ పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బాలల హక్కులను కాపాడుకుందాం

వీరఘట్టం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): బాలల హక్కులను కాపాడుకుందామని టీడీపీ పట్టణ అధ్యక్షుడు జామి లక్ష్మీనారాయణ అన్నారు. ఈ మేరకు సోమవారం వీరఘట్టం సమావేశం నిర్వహించి, మాట్లాడారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. చదువు మధ్యలో ఆపేసిన పిల్లలను మళ్లీ చదివించేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలన్నారు. వినియోగంలో లేని బోర్లు, మంచినీటి బావులను మూసివేయాలని, లేకపోతే పిల్లలకు ప్రమాదం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ నీటి సంఘం అధ్యక్షుడు బల్లా హరిబాబు, ప్రజలు పాల్గొన్నారు.

సామాజిక భవనాన్ని నిర్మించండి

వీరఘట్టం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): వీరఘట్టంలోని బీసీ కాలనీ పక్కన ఉన్న ఎస్సీ వీధిలో సామాజిక భవనాన్ని నిర్మించాలని పలువురు కోరారు. ఈ మేరకు సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎంపీడీవో బి.వెంకటరమణకు వినతిపత్రం అందించారు. 2010 సంవత్సరంలో అప్పటి తహసీల్దార్ సామాజిక భవన నిర్మాణానికి 2 సెంట్ల స్థలాన్ని కేటాయించారని చెప్పారు. నిధులు మంజూరు చేసి, భవనాన్ని నిర్మించాలని రాయిపల్లి జీవరత్నం, కాలనీవాసులు కోరారు.

గిరిజన సమస్యలపై వినతి

పాచిపెంట, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నంద, పూడి, చొక్కాపువానివలస, కొండతాడూరు గ్రామాల్లో సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు మంజూరు చేయాలంటూ సోమవారం స్థానిక తహసీల్దార్ డి.రవికి గిరిజనులు వినతిపత్రం అందజేశారు. కుడుమూరులో గల సర్వే నెంబరు 48లో 782 ఎకరాలకు గిరిజనులకు సాగు పట్టాలు ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు మజ్జి కృష్ణమూర్తి, చింత రాంబాబు, సీపీఎం మండల నాయకులు కోరాడ ఈశ్వరరావు, పలు గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

హెచ్‌సీ కృష్ణమూర్తికి 'స్వర్ణనంది'


పురస్కారం అందుకుంటున్న కృష్ణమూర్తి

పార్వతీపురంటౌన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): పట్టణ పోలీసు స్టేషన్‌కు చెందిన హెచ్‌సీ కె.కృష్ణమూర్తికి జాతీయ స్థాయి సేవ స్వర్ణనంది పురస్కారం లభించింది. ఆయన చేస్తున్న సామాజిక సేవకులకు గాను హైదరాబాదుకు చెందిన 'సర్వేజనా సుఖినోభవంతు' సామాజిక సాంస్కృతిక సేవ సంస్థ ఆదివారం రాత్రి ఈ పురస్కారాన్ని అందించింది. ఈసందర్భంగా ఆయన సోమవారం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. జాతీయ స్థాయిలో ఈ పురస్కారం రావడం పూర్వజన్మ సుకృతమన్నారు.

అడ్వయిజరీ బోర్డు సమావేశంలో ప్రభుత్వ విప్

కురుపాం/ గుమ్మలక్ష్మీపురం/ కొమరాడ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): అమరావతిలోని సచివాలయం మూడో బ్లాక్‌లో ఉన్న సమావేశ మందిరంలో మంత్రి డోలా వీరాంజనేయులు ఆధ్వర్యంలో సోమవారం జరిగిన స్టేట్ అడ్వయిజరీ బోర్డు ఆన్ డిసబిలిటీ సమావేశంలో సభ్యుల హోదాలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ దివ్యాంగులకు ఐడీ కార్డులు ఇవ్వాలని, వారి పర్సంటేజ్ బట్టి ట్రైసైకిళ్లు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ, ఎమ్మెల్సీ కల్పలత పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ జగదీశ్వరి

ర్యాలీని జయప్రదం చేయండి

- నేడు 'మన ఊరు బడిని కాపాడుకుందాం'

సీతానగరం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): పాఠశాలల అసంబద్ధ విలీనానికి వ్యతిరేకంగా 'మన ఊరు బడిని కాపాడుకుందాం' అనే నినాదంతో పార్వతీపురం జిల్లా కేంద్రంలో ఈనెల 25న తలపెట్టిన నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని యూటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.శ్రీనివాసరావు, బి.ప్రసాదరావులు కోరారు. ఈసందర్భంగా వారు సోమవారం సీతానగరంలో సమావేశం నిర్వహించి, మాట్లాడారు. యూటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో చేపట్టబో యే నిరసన ర్యాలీలో జిల్లాలోని అన్ని మండలాల ఉపా ధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యాభిలాషులు అధిక సంఖ్య లో పాల్గొవాలని కోరారు. 3, 4, 5 తరగతులను సమీప పాఠశాలల్లో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ, ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేసే ప్రభుత్వ చర్యలను అడ్డు కుంటామని తీర్మానించారు. ఈ సమావేశంలో యూటీ ఎఫ్ మండల ఉపాధ్యక్షుడు ఎ.పోలినాయుడు, జిల్లా కౌన్సిల్ సభ్యులు బి.ఆదినారాయణ, ఎం.గోవిందరావు, జె.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

న్యాయ పోరాటం చేస్తాం

పాలకొండ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ విరుద్ధంగా చేపట్టిన వర్గీకరణను సామాజిక ఉద్యమాలతో సాధించుకుందామని రెల్లికుల సామాజికవర్గ రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని రెల్లివీధిలో సోమవారం సమావేశం నిర్వహించి, మాట్లాడారు. రెల్లికుల సామాజిక వర్గానికి ఏబీసీడీ వర్గీకరణలో అన్యాయం జరిగిందన్నారు. రెల్లికులానికి ఐదు శాతం రిజర్వేషన్లు కల్పిస్తే బాగుంటుందన్నారు. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే న్యాయ పోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో రెల్లికుల సామాజిక వర్గ నేతలు మజ్జి బాబ్జీ, బెవర శివ ప్రసాద్, ఆకుల కుమార్, పిన్నింటి అప్పన్న, ఆర్జి ఈశ్వరరావు, సుధాకర్‌మాస్టార్, గుమ్మయ్య, సుధాకర్, గణేష్‌మాస్టార్ తదితరులున్నారు.


నినాదాలు చేస్తున్న రవికుమార్

ఏనుగుల జోన్ వద్దు


తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న దృశ్యం

సీతానగరం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలో అమ్మాదేవి కొండపై ఏర్పా టు చేయదలచిన ఏనుగుల జోన్ ప్రతిపా దనను విరమించుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రెడ్డి వేణు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట అప్ప య్యపేట, రేపటివలస, తామరఖండి, జోగింపేట, గుచ్చిమి, తానసీతారాంపురం, చిన్నారాయుడుపేట, పార్వతీపురం మండ లం పులిగుమ్మి, గదబవలస గ్రామాల ప్రజలతో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. అమ్మాదేవి కొండ వద్ద సుమారు 1100 ఎకరాల విస్తీర్ణంలో గల కొండ సరిహద్దుల్లో ఏనుగుల జోన్ పేరుతో ఫారెస్టు అధికారులు ట్రెంచ్ కటింగ్ పనులు చేపట్టారన్నారు. ప్రజలకు తెలియజేయకుండా, గ్రామసభ లు నిర్వహించకుండా పనులు చేపట్టడడం సబబు కాదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

సాగు పట్టాలు ఇవ్వాలి

సాలూరు రూరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): అటవీ, బంజరు భూములను సాగు చేసుకుంటు న్న రైతులకు సాగు పట్టాలివ్వాలని సీపీఎం నాయకుడు మర్రి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు సోమవారం సాలూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల తో ధర్నా చేశారు. బొర్రపణుకు, జిల్లేడువలస, నెలిపర్తి, ఖరాసవలస తదితర గ్రామాల రైతులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు, రైతులు

భూ సమస్యలను పరిష్కరించండి

మక్కువ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలో నెలకొన్న భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్‌వై నాయుడు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శంబర, తూరుమామిడి గ్రామాల్లో సుమారు 45 ఎకరాల భూమిని పెత్తందారులు ఆక్రమించారని, విచారణ చేపట్టి ప్రభుత్వమే భూమిని స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు పంచాలన్నారు. తహసీల్దార్ షేక్ ఇబ్రహీంకు వినతిపత్రం అందించారు. ఆదివాసీ గిరిజన సంఘ మండల నాయకులు తాడంగి ప్రభాకరరావు, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

సీఎం కాన్ఫరెన్స్‌కు కలెక్టర్

పార్వతీపురం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్వహించనున్న కాన్ఫరెన్స్‌కు జిల్లా నుంచి కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదివారం బయలుదేరి వెళ్లారు. ఈనెల 25, 26 తేదీల్లో రాష్ట్ర సచివాలయంలో కలెక్టర్ల కాన్ఫరెన్స్ జరగనుంది. ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లా అభివృద్ధిపై, ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనులపై కలెక్టర్ వివరించనున్నారు.

సారా విక్రయిస్తే చర్యలు తప్పవు

గరుగుబిల్లి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో సారా అమ్మకాలు చేస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ పి.బాల హెచ్చరించారు. ఇటీవల సారా కేసుల్లో పట్టుబడిన ఆరుగురిని సీతానగరం ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ డి.పద్మావతి సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఎదుట హాజరుపర్చారు. ఆ ఆరుగురిపై కేసులు నమోదు చేశారు. ఏడాది కాలంలో మరోసారి సారాతో పట్టుబడితే రూ.లక్ష జరిమానాతో పాటు ఒక ఏడాది జైలు శిక్ష విధిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ బి.సుందరరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ గౌరీప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల పరిశీలన

సీతానగరం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జోగింపేట ప్రతిభ జూనియర్ కళాశాల, అంబేడ్కర్ పాఠశాలల పరీక్షా కేంద్రాలను విశాఖపట్నం రీజనల్ జాయింట్ డైరెక్టర్ విజయభాస్కరరావు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలను విద్యార్థులు స్వతహాగా రాస్తే వారి నైపుణ్యత కనబడుతుందన్నారు. ఆయన వెంట స్క్వాడ్, ఎంఈవో సూరిదేముడు ఉన్నారు.

వైభవంగా వేంకటేశ్వరుని కల్యాణం

సాలూరు రూరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): సాలూరు కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆస్థాన కల్యాణ మండపంలో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

శక్తి యాప్‌పై అవగాహన

పాలకొండ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మహిళల రక్షణ కోసం ప్రవేశపెట్టిన శక్తి యాప్‌పై పోలీసులు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. సోమవారం పాలకొండ పట్టణంలోని రామకళామందిర్ సచివాలయంలో ఉమెన్ ప్రొటెక్షన్ బలివాడ సంధ్య పలువురు మహిళలకు శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. వారి మొబైల్‌లో శక్తియాప్‌ను డౌన్‌లోడ్ చేయించారు. ఈ యాప్‌ను ఎలా ఉపయోగించాలో వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఆర్పీ లలిత తదితరులు పాల్గొన్నారు.

క్షయను తరిమికొడదాం

వీరఘట్టం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ క్షయ వ్యాధి నివారణా దినోత్సవం సందర్భంగా వీరఘట్టం పీహెచ్‌సీ వద్ద సోమవారం ర్యాలీ నిర్వహించారు. క్షయను తరిమికొట్టండి, క్షయ రహిత సమాజం కోసం కలిసికట్టుగా కృషి చేద్దామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యుడు ప్రదీప్‌కుమార్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

- గరుగుబిల్లి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): క్షయ వ్యాధిపై నిర్లక్ష్యం వహించరాదని పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్.సంతోషకుమార్ సూచించారు. సోమవారం పీహెచ్‌సీ ఆవరణలో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



గరుగుబిల్లి: ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది